క్లుప్తంగా

వేకువజామునే పింఛన్ల పంపిణీ



ఏర్పేడు: పింఛన్ అందజేస్తున్న శివయ్య



రేణిగుంట : స్విమ్స్‌లో పింఛన్ అందజేస్తున్న వలంటీర్

ఏర్పేడు: మండల కేంద్రంలో ఒకటో తేదీ బుధవారం తెల్లవారు జామునే లబ్ధిదారుల ఇళ్లకు వలంటీర్‌లతో వెళ్లి సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య పెన్షన్ నగదును అందజేశారు. ఆయన మాట్లాడుతూ పింఛన్లతో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఆర్థిక భరోసా ఏర్పడి జీవితాలు సజావుగా సాగుతున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి మునికృష్ణారెడ్డి, వలంటీర్లు పాల్గొన్నారు.

రేణిగుంట: రేణిగుంట 18వ వార్డు జ్యోతినగర్‌కు చెందిన లబ్ధిదారురాలు డి.అమ్మినమ్మ(72)కు తిరుపతి స్విమ్స్ ఆస్పత్రికి వెళ్లి వలంటీర్ ప్రవల్లిక పింఛన్ అందజేసింది. వార్డు సభ్యుడు ఇస్సనాథన్‌తో కలసి స్విమ్స్‌కు వెళ్లి చికిత్స పొందుతున్న ఆమెకు పింఛను మొత్తం అందజేసింది. వలంటీర్ సేవలను ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి బియ్యపు పవిత్రారెడ్డి అభినందించారు.

ఆమందూరులో వ్యాక్సినేషన్



పిల్లలకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

ఏర్పేడు: మండలంలోని ఆమందూరులో బుధవారం ఏర్పేడు పీహెచ్‌సీ డాక్టర్ రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ఇమ్యూనైజేషన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ పరిధిలోని ఆమందూరు, బాలకృష్ణాపురం, బీసీ కాలనీలో 5 ఏళ్ల లోపు పిల్లలు, గర్భిణులకు, బాలింతలకు టీకాలు వేశారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఆరోగ్య సూత్రాల పాటించాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ దీప, ప్రజాప్రగతి ట్రస్ట్ మండల కన్వీనర్ చంద్రశేఖర్, ఏఎన్‌ఎం గంగమ్మ, అంగన్‌వాడీ టీచర్ సుమతి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రాజశేఖర్

శ్రీకాళహస్తి: పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జేకేసీ జవహర్‌నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం ఉద్యోగ నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రాజశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థులకు ఉద్యోగాలు పొందే విధంగా శిక్షణ ఇవ్వడమే కార్యక్రమం లక్ష్యమన్నారు. జేకేసీ, ప్లేస్‌మెంట్ అధికారిణి డాక్టర్ మాలతి గాబ్రియేల్ మాట్లాడుతూ విద్యార్థినులకు కంప్యూటర్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, కాంపిటీటివ్ ఎగ్జామ్స్ స్కిల్స్‌పై శిక్షణ ఉంటుందని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ దీనదయాల్, అధ్యాపకులు నరసింహారావు, డాక్టర్ రేవతి, దుర్గ అనుజ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు రూ.10వేలు ఇవ్వరూ!

సత్యవేడు: టైలరింగ్, చేనేత కార్మికులకు ఇస్తున్నట్లే భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం ప్రతి ఏటా రూ.పదివేలు ఇవ్వాలని సీఐటీయూ డివిజన్ కార్యదర్శి ఎం. రమేష్ కోరారు. బుధవారం సీఐటీయూ నాయకులు అరుణాచలంతో కలసి తహసీల్దార్ టీవీ. సుబ్రమణ్యంకు వినతి పత్రం అందజేశారు. నాలుగేళ్లుగా సంక్షోభంలో ఉన్న భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని కోరారు. తిరుమలై రెడ్డి, బాబు, ఏలుమలై, రమేష్, శరవణబాబు, షణ్ముగం, ప్రదీప్, శేఖర్, వేలు కృష్ణమూర్తి పాల్గొన్నారు.

త్వరితగతిన అభయ్ యాప్ సర్వే

చిత్తూరు అర్బన్: ఆరోగ్యశ్రీ, ప్రభుత్వ వైద్య సర్వీసుల సేవలకు సంబంధించి అభయ్ యాప్ సర్వేను ఏఎన్‌ఎంలు త్వరితగతిన పూర్తి చేయాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓరి హరినాథ్ రెడ్డి ఏఎన్‌ఎంలను ఆదేశించారు. నగరపాలక ప్రజారోగ్య అధికారి డాక్టర్ లోకేష్‌తో కలిసి నగరంలోని సత్యనారాయణపురం, మురుకంబట్టు, కాజూరు అర్బన్ ఆరోగ్య కేంద్రాలను, దొడ్డిపల్లె, సాంబయ్యకండిగ వార్డు సచివాలయాలను తనిఖీ చేశారు. అర్బన్ ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేసి వైద్య సిబ్బందితో సమీక్షించారు. ఆరోగ్యశ్రీ సేవలు పొందిన లబ్ధిదారుల అభిప్రాయాలను అభయ్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఏఎస్వో నరసింహ, వైద్యాధికారులు పాల్గొన్నారు.

నిర్మాణాత్మకంగా పనిచేయండి

- పథకాలను ప్రజలందరికీ చేరవేయడంలో కీలకపాత్ర పోషించండి
- గృహ సారథులు, కన్వీనర్లు, వలంటీర్లకు ఎమ్మెల్యే ఆదిమూలం పిలుపు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిమూలం

బుచ్చినాయుడుకండ్రిగ: గ్రామ సచివాలయాల కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులు ప్రజలు–వైఎస్సార్‌సీపీకి వారధిగా, పార్టీ అభ్యున్నతి కోసం నిర్మాణాత్మకంగా పనిచేయాలని, ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కీలక భూమిక పోషించాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు. స్థానిక మార్కెట్ యార్డులో బుధవారం ఆయన గ్రామ సచివాలయ కన్వీనర్లు, గ్రామ వలంటీర్లు, గృహ సారథులకు ఒకరోజు శిక్షణ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పథకాల ఫలాలు ప్రజలకు పారదర్శకంగా అందివ్వాలనే లక్ష్యంతో వలంటీర్ వ్యవస్థ శ్రీకారం చుట్టారని, అలాగే పార్టీ అభ్యున్నతి కోసం గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులను నియమించారన్నారు.

ఒక్కో సచివాలయానికి ముగ్గురు గ్రామ సచివాలయ కన్వీనర్లు, 50 గృహాల క్లస్టర్‌కు వలంటీర్‌తోపాటు ఇద్దరు గృహ సారథులు ఉంటారన్నారు. వీరంతా ప్రభుత్వ పథకాలు, పార్టీ పనుల్లో భాగస్వామ్యులవుతారని తెలిపారు. మండలంలో 14 గ్రామ సచివాలయాలకు 42 మంది కన్వీనర్లు, 199 వలంటీర్లకు 398 మంది గృహ సారథులున్నారని, వీరందరినీ సమన్వయం చేసి పనులు చేయించడానికి మండల గ్రామ సచివాలయ కన్వీనర్ ఉంటారని వివరించారు. వీరి సహకారంతో 2024లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో మరోసారి అత్యధిక సీట్లను కైవసం చేసుకుంటామని జోస్యం చెప్పారు. అనంతరం నూతనంగా ఎన్నుకున్న మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ జయచంద్రనాయుడును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆరణి విద్యాధరరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ప్రతిమ, ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి, వైస్ ఎంపీపీ మునికృష్ణారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ హరనాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు గోపాల్‌రెడ్డి, ఉగ్గుమూడి గురునాథం, నాయకులు సుందర్‌రెడ్డి, గురవయ్య, అజయ్‌కుమార్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, మునిరాజా, ఎంపీటీసీ రవి, సంజీవయ్య, హరి, ప్రసాద్ పాల్ తదితరులు పాల్గొన్నారు.



హాజరైన గ్రామ సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులు

నేడు ఎమ్మెల్యే పర్యటన

సత్యవేడు: సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గురువారం ఉదయం10 గంటలకు మండలంలోని శిరుణంబూదూరు సచివాలయ పరిధిలోని గ్రామాల్లో పర్యటిస్తారని మండల కన్వీనర్ కే. సుశీల్ కుమార్ రెడ్డి తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు ఎంపీడీఓ కార్యాలయంలో సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహ సారథులకు సమావేశం నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

ఎస్టీలకు ఇంటి పట్టాల పంపిణీ



ఇంటి పట్టాలు అందజేస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి

తొట్టంబేడు(శ్రీకాళహస్తి రూరల్): తొట్టంబేడు మండలం చిట్టత్తూరు పంచాయతీ గణపతి ఎస్టీ కాలనీ వాసులకు బుధవారం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమార్తె, వైఎస్సార్ సీపీ నాయకురాలు పవిత్ర రెడ్డి ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. ఎస్టీ కాలనీలో దాదాపు 40 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న 15 మంది ఎస్టీలు తమకు స్థల ధ్రువీకరణ పత్రాలు లేవని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఎస్టీ కాలనీ వాసులకు అధికారులు స్థల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేశారు. బుధవారం గణపతి ఎస్టీ కాలనీ వాసులకు ఇంటి ధ్రువీకరణ పత్రాలను పవిత్రారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గణపతి కాలనీ వాసులు మాట్లాడుతూ దశాబ్దాలుగా తాము అధికారులు, రాజకీయ నాయకులు చుట్టూ తిరిగినా ధ్రువీకరణ పత్రాలు ఇవ్వలేదని, ఎమ్మెల్యే స్పందించి మంజూరు చేయించడం సంతోషంగా ఉందన్నారు. పవిత్ర రెడ్డి మాట్లాడుతూ ఎటువంటి సహాయం అవసరమైనా ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వస్తే వెంటనే స్పందిస్తారని తెలిపారు. అనంతరం ఆమెను కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. సర్పంచ్ కృష్ణమూర్తి, ఎంపీటీసీ సభ్యుడు నరసింహులు, నాయకులు చెంగారెడ్డి, రమణయ్య, రఘు, చొడవరం భాస్కర్ రెడ్డి, భక్తవత్సలం, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల రక్తదానం



ఆర్టీసీ డిపోలో రక్తదానం చేస్తున్న సిబ్బంది

సత్యవేడు: అన్ని దానాల్లో రక్తదానం మిన్న అని ఆర్టీసీ డీఎం కేవీ.రమణ అన్నారు. బుధవారం సత్యవేడు ఆర్టీసీ డిపోలో నిర్వహించిన రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకుని తిరుపతి ఎస్వీ బ్లడ్ బ్యాంకు సిబ్బంది ఆర్టీసీ డిపోలో రక్తదాన శిబిరం నిర్వహించారు. 25 మంది రక్తం దానం చేశారు. డీఎం మాట్లాడుతూ, ప్రాణాపాయంలో ఉన్న వ్యక్తులకు రక్తదానం చేస్తున్న ఆర్టీసి సిబ్బంది సహకారం మరువలేనిదన్నారు. ఏపీఎస్‌ఆర్టీసీ ఈడీ ఆదేశాల మేరకు పలు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు డీఎం తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ డీఎస్ వర్మ, ఎన్‌ఎంయూఏ సెక్రటరీ ఎస్. వెంకటేశ్, ఎంప్లాయీస్ యూనియన్ సెక్రటరీ ఎస్‌ఎం. బాబు, వైఎస్సార్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు సి.సుధాకర్, సెక్రటరీ వి.బాబు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని గెలిపించండి



గుత్తివారిపల్లె ప్రచారంలో వైఎస్సార్ సీపీ నాయకులు

రేణిగుంట: రాష్ట్రంలో జగనన్న సంక్షేమ పాలనను చూసి తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ వైఎస్సార్ సీపీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి ఆశీర్వదించి గెలిపించాలని వైఎస్సార్ సీపీ నాయకులు జలదంకి మదన్‌మోహన్‌రెడ్డి కోరారు. మండలంలోని గుత్తివారిపల్లె, గురవరాజుపల్లె, ఎల్లమండ్యం, జీపాళెం, తూకివాకం గ్రామాల్లో బుధవారం పట్టభద్రులను కలిసి ఈ మేరకు ప్రచారం నిర్వహించారు. రేణిగుంట ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, సర్పంచులు షైనాజ్‌బీ, మంజుల, బత్తెమ్మ, నాయకులు రహీం, శంకర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, వేణు, గంగయ్య, రహంతుల్లా,గుణ, రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

కుష్టుపై విద్యార్థులకు అవగాహన



తొట్టంబేడు(శ్రీకాళహస్తి రూరల్) : మండలంలో సాంబయ్యపాళెం పాఠశాలలో బుధవారం కుష్టు వ్యాధిపై విద్యార్థులకు హెల్త్ సూపర్‌వైజర్ కామరాజు అవగహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ శరీరంపై నొప్పిలేని మచ్చలు ఉన్నవారు ఆశాకార్య కర్త, ఏఎన్ ఎం, ఎంఎల్‌హెచ్‌పీలకు తెలిపి ఆలస్యం చేయకుండా దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ఖరీదైన మందులను వ్యాధి నిర్మూలనకు అందజేస్తోందని తెలిపారు. సర్పంచ్ సుజాతమ్మ, ప్రధానోపాధ్యాయులు మంగీలాల్, ఏఎన్‌ఎం ఇందిర, ఆశా కార్యకర్త సుమలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో భీష్మ ఏకాదశి పూజలు

గూడూరు: పట్టణంలోని పలు ప్రాంతాల్లోని వైష్ణవ దేవాలయాల్లో భీష్మ ఏకాదశిని అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక అభిషేక పూజలు, అలంకరణలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామి, అమ్మవార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

నాయుడుపేటటౌన్: భీష్మ ఏకదాశి సందర్భంగా మండల పరిధిలోని శివాలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహించారు. పట్టణంలోని స్వర్ణముఖి నది ఒడ్డున ఉన్న ప్రసూనాంబ సమేత నీలకంఠేశ్వర స్వామి ఆలయం వద్ద గణపతి హోమం, ఏకాదశి రుద్రాభిషేకం, బిల్వార్చన పూజలను భక్తిశ్రద్ధలతో జరిపారు.



గూడూరు అలఘునాథస్వామి ఆలయంలో తులసి పూజ

వాకాడు: బాలిరెడ్డిపాళెం గ్రామంలో వెలసిన పట్టాభిరామాలయంలో బుధవారం భీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు.

కండలేరులో 49.070 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో బుధవారం 49.070 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగ కాలువకు 1,210 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 30, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 60, లోలెవల్ స్లూయిజ్‌కు 70, హైలెవల్ స్లూయిజ్‌కు 130 క్యూసెక్కుల వంతున విడుదల చేస్తున్నట్లు చెప్పారు.

వైభవంగా గోపుర కలశ ప్రతిష్ట

చిల్లకూరు: పొన్నవోలు పంచాయతీలోని మొగిలిగుంట కొత్తపాళెం గ్రామంలో కొత్తగా నిర్మించిన శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయం గోపుర కలశ ప్రతిష్ఠ బుధవారం వైభవంగా జరిగింది. వేద పండితులు రుక్మిణి, సత్యభామ, వేణుగోపాలస్వామి మూలమూర్తులకు అభిషేకాలు నిర్వహించిన అనంతరం ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయ శిఖరంపై కలశం ప్రతిష్ఠించారు. హోమ పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. గ్రామంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది.

ఘనంగా స్పోర్ట్స్‌డే వేడుకలు

శ్రీకాళహస్తి: పట్టణంలోని శ్రీరామ్‌నగర్‌కాలనీ శ్రీచైతన్య పాఠశాలలో స్కూల్ స్పోర్ట్స్‌డే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. సీఐ వెంకటప్ప ముఖ్యఅతిథిగా పోటీలను ప్రారంభించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ ఈశ్వరయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఏజీఎం శ్రీనివాసులు, డీస్ సుబ్రహ్మణ్యం, ఇన్‌చార్జులు కల్పన, జానకి, మేఘన, ఏవో సురేష్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతుల ప్రదానం

ముక్కంటి సేవలో ఎస్పీ పరమేశ్వరరెడ్డి

శ్రీకాళహస్తి: శ్రీజ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని బుధవారం తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి దర్శించుకున్నారు. ఆలయదక్షిణ గోపురం వద్ద పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం పలకి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. సీఐ అంజుయాదవ్, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు. అంతకుముందు ఎస్పీ పరమేశ్వరరెడ్డి క్యూల పటిష్టతను పరిశీలించారు. మహాశివరాత్రి రోజు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండే విధంగా క్యూలు ఏర్పాటు చేయాలన్నారు.



ఆలయంలో ఎస్పీ పరమేశ్వరరెడ్డి, పాలకమండలి సభ్యులు

దేవాలయాలు మానవతా వికాస కేంద్రాలు



ఆలయంలో చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

శ్రీకాళహస్తి రూరల్: దేవాలయాలు మానవతా వికాస కేంద్రాలని శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పేర్కొన్నారు. మండలంలోని వేడాం దళితకాలనీలో నూతనంగా శ్రీసీతారామాలయాన్ని నిర్మించారు. ఆలయ కుంభాభిషేక వేడుకల్లో బుధవారం ఆయన పాల్గొన్నారు. అర్చకులు ఆలయంలో విశేష పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన భక్తులనుద్దేశించి మాట్లాడుతూ మన ఆధ్యాత్మిక సంపదను భావితరాల వారికి తెలియ పరచాల్సిన ఆవశ్యకత అందరిపై ఉందని తెలిపారు. మానవుల సర్వతోముఖాభివృద్ధికి భక్తి మార్గమే ఏకైక మార్గమని చెప్పారు. దేవాలయాల ద్వారా ఆధ్యాత్మిక జ్ఞానం, సాంస్కృతిక చైతన్యం లభిస్తుందని తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణానికి ఎంతో చొరవ చూపారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాలు లేకపోతే ఎమ్మెల్యే దృష్టికి తీసుకువస్తే మంజూరు చేస్తారని వివరించారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రసాద్, వెంకటకృష్ణయ్య, బత్తెయ్య, భాస్కర్, మధు, మల్లిరెడ్డి, వెంకటరమణయ్య, వినోద్, మణి, భాను, రాఘవులు, కుమారస్వామి, బాలగౌడ్, సునీల్, తేజ పాల్గొన్నారు.

ముగిసిన అమ్మా భగవాన్ దర్శనాలు



ఏకం ఆలయంలో భక్తుల సందడి

వరదయ్యపాళెం: మండలంలోని ఏకం ఆలయంలో వారం పాటు వరుస దర్శనాలు బుధవారం సాయంత్రంతో ముగిశాయి. చివరిరోజు రాష్ట్రం నలు మూలల నుంచి విచ్చేసిన 55వేల మంది భక్తులు అమ్మాభగవాన్ దంపతులను దర్శించుకున్నారు. వారం రోజుల్లో దాదాపుగా 2లక్షలకు పైగా భక్తులు దర్శించుకున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. 8ఏళ్ల తర్వాత భక్తులు ముంగిటకు భగవాన్ దంపతులు రావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చినట్లు చెప్పారు. లోకా ఫౌండేషన్ వ్యవస్థాపకులు కృష్ణాజీ, ఏకం వైస్ ప్రెసిడెంట్ లోకేష్ దాసాజీ, ఆచార్య ఆనందగిరిజీ, ఉమాపతి, రుద్ర, శ్రీరామ్మూర్తి, సునీల్, రమేష్ దాసాజీ ఆలయ ప్రాంగణంలో, అలాగే డీఎస్పీ జగదీష్ నాయక్, సీఐలు శివకుమార్ రెడ్డి, శ్రీనివాసులు, ఎస్‌ఐలు నాగార్జునరెడ్డి, వీరాంజనేయులు, ఏఎస్‌ఐలు షణ్ముగం, పొన్నుస్వామి, సిబ్బందితో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఎల్లో మీడియా ఒత్తిడితో మంత్రిపై నిందలు

- ఎదురు తిరిగిన గ్రామస్తులు
- వారు చెప్పమంటే చెప్పానన్న టీడీపీనేత

నగరి : మంత్రి ఆర్కేరోజాపై బురద జల్లాలన్న దురుద్దేశంతో ఆమె దత్తత తీసుకున్న నగరి మండలంలోని మీరాసాహెబ్ పాళెం గ్రామానికి వెళ్లిన ఎల్లో మీడియాకు అక్కడ గ్రామస్తులు ఎవరూ వారి వద్దకు రాకపోవడంతో టీడీపీ నాయకుడు ఎస్‌ఎం బాషా ద్వారా లేనిపోని ఆరోపణలు చేయించారు. మంత్రి దత్తత తీసుకున్న గ్రామంలో అభివృద్ధి పనులు జరగలేదని, సమస్యలు తిష్ట వేశాయంటూ ఆయన చెప్పాడు. అదే మీడియాలో ప్రసారం కావడంతో అది చూసిన గ్రామస్తులు టీడీపీ నాయకుని పై తిరగబడ్డారు. గ్రామాన్ని ఇంతగా అభివృద్ధి చేస్తుంటే ఎందుకలా చెప్పావంటూ నిలదీశారు. దీంతో పార్టీ పిచ్చిలో పడి తాను తప్పు చేశానని తెలుసుకున్న టీడీపీ నాయకుడు ఎస్‌ఎం బాషా మళ్లీ మీడియా ముందుకు వచ్చాడు.

స్క్రిప్ట్‌ను మాత్రమే తాను వల్లించా..

ఎల్లో మీడియాలో తాను మాట్లాడింది సొంత మాటలు కావని వారు చెప్పిన స్క్రిప్ట్‌ను మాత్రమే తాను వల్లించావంటూ జరిగిన సంగతి బయటపెట్టాడు. వారు చెప్పిన మాటలు విన్నందుకు గ్రామంలో తన పరువు పోయిందన్నారు. తన ఇంట్లోనూ తనకు వ్యతిరేకత ఎదురైందని వాపోయాడు. గ్రామంలో 55 గృహాలను కట్టిస్తూ, 18 విద్యుత్ స్తంభాలు ఏర్పాటుచేసి, 8 వీధులకు సిమెంటు రోడ్లు వేస్తున్నారని, 30 వీధి దీపాలు అమర్చారన్నారు. 53 మందికి గ్రామం సమీపంలోనే ఇంటి పట్టాలు ఇప్పించారని చెప్పారు. నాడు–నేడు పథకంలో గ్రామ పాఠశాల కార్పొరేట్ స్థాయికి మారిందన్నారు. ప్రస్తుతం అంగన్ వాడీ కేంద్రం అప్‌గ్రేడ్ చేయడానికి మంజూరైందని వివరించారు.



మీడియాతో మాట్లాడుతున్న ఎస్‌ఎం బాషా

కమనీయం..కల్యాణం

వెంకటగిరి: పట్టణంలో రెండు రోజులుగా జరుగుతున్న భద్రావతి సమేత భావనారుషి తిరునాళ్లలో భాగంగా బుధవారం స్వామివార్ల కల్యాణోత్సవం కమనీయంగా జరిగింది. మల్లమ్మగుడి వీధి, ఎన్టీఆర్‌కాలనీ, ఉపాధ్యాయనగర్, సాలి కాలనీ ప్రాంతాల్లో ఉదయం తిరునాళ్లలో భాగంగా కలశాల ఊరేగింపు జరిగింది. ఆయా ఆలయాల్లో వేద పండితులు మంత్రోచ్ఛరణాల మధ్య జరిగిన కల్యాణోత్సవాన్ని భక్తులు కన్నుల పండువగా తిలకించారు రాత్రి స్వామివార్ల గ్రామోత్సవం వేడుకగా జరిగింది.



భద్రావతి సమేత భావనారుషిస్వామివారి కల్యాణోత్సవం

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

పెళ్లకూరు: వ్యవసాయ సాగులో రైతులందరూ మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని రాష్ట్ర వ్యవసాయశాఖ పరిశీలకులు డాక్టర్ జి. వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం నెలబల్లి, జీలపాటూరు గ్రామాల్లో జరిగిన పొలంబడి కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ భూసార పరీక్షలు చేసుకున్న రైతులందరూ వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ పంటల ఎంపిక చేసుకోవాలన్నారు. మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తూ, సేంద్రియ ఎరువుల వినియోగం ద్వారా నాణ్యమైన అధిక దిగుబడులు పొందేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా క్రిమి సంహారక నివారణ కోసం వినియోగించే పురుగులమందు విషయంలో శాస్త్రవేత్తల సలహాలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద్‌రావు, ఏడీఏ ధనుంజయరెడ్డి, ఏవోలు ప్రవీణ, గణేష్, వీఏఏలు చందు, రాజేష్ పాల్గొన్నారు.



రైతులకు సూచనలు ఇస్తున్న డాక్టర్ వెంకటేశ్వర్లు

నిత్యాన్నదానానికి రూ.2 లక్షల విరాళం



ఈఓకు విరాళ చెక్కును అందజేస్తున్న దాతలు

సూళ్లూరుపేట: పట్టణంలోని చెంగాళమ్మ పరమేశ్వరి నిత్యాన్నదాన పథకానికి తిరుపతికి చెందిన కొనెగారి సాయిసూరజ్‌రెడ్డి, కుమారి సుదీప్తి కుటుంబసభ్యులందరూ కలిసి రూ.2,02,232 నగదు చెక్కును ఈఓ ఆళ్ల శ్రీనివాసులురెడ్డికి బుధవారం అందజేశారు. అమ్మవారికి మొక్కు చెల్లించుకునేందుకు వారు అమ్మవారిని దర్శించు కున్న అనంతరం ఆలయ కార్యాలయంలో నగ దు చెక్కును ఈఓకు అందజేశారు. ఆలయ పాలకమండలి సభ్యుడు చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

వరసిద్ధుని సేవలో

యాదమరి: కాణిపాక వినాయక స్వామిని పల్నాడు జిల్లా వినుకొండ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు బుధవారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.

PUBLIC NOTICE

My client intends to purchase the following agricultural lands of Irugulam Revenue Village, Sathyavedu Mandal, Tirupati District and if anybody has any objection the same may be intimated to the under signed, with proper documents within 10 days, from the date of publication of this notice:

Sy. No.	Extent in acres
233/3A	0.530
Total	0.530

M.S.REDDY, Advocate
16/851,Sriramnagar Colony
Srikalahasti. 9940304821